విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 5,ఆగస్టు 2025

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి..

తొమ్మిదో మహాసభలో నారాయణస్వామి డిమాండు

బండి రామకృష్ణ
బుక్కరాయ సముద్రం
మండల కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: బుక్కరాయ సముద్రం సిపిఐ 9వ మండల మహాసభలు సోమవారం వాల్మీకి కళ్యాణ మండపం లో నిర్వహించారు. ఈ సభలకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పి. నారాయణస్వామి, సి.మల్లి కార్జున ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందాయని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో అదేవిధంగా విపరీతంగా విద్యుత్ చార్జీలు పెంచాయని తదితర వాటిపై ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. రైతులకు సాగునీరు సకాలంలో అందించి ఆదుకోవాలని, ఉపాధి హామీ పనులలో జరిగిన అవినీతిని సమగ్ర విచారణ చేసి అవినీతి చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మహాసభలో తీర్మానము చేశారు. బుక్కరాయసముద్రం పంచాయతీ పరిధిలో ఉన్న కె.వి.ఎస్.నగర్, వీరభద్ర కాలనీ, గిరి ప్రసాద్ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని అలాగే మండలంలో ఉన్న రైతులను రైతు కూలీ గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను చర్చించి కమ్యూనిస్టు పార్టీ ప్రజా పోరాటాలు చేయాలని ఈ సభలో పిలుపునిచ్చారు. అనంతరం ఈ సభలో నూతన కమిటీని 33 మంది కౌన్సిల్ సభ్యులు, 19 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బండి రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా రామాంజనేయులు, ఆనంద్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిరామకృష్ణ, సిపిఐ సింగనమల నియోజక వర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో సింగనమల కార్యదర్శులు మర్రిస్వామి, మధు, తిరుపతయ్య, సుంకన్న, పెద్ద తిరుపతయ్య, హరికృష్ణ భాస్కరు వెంకటలక్ష్మి పాల్గొన్నారు..

ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

జైల్లో ఉన్న ఖైదీల కంటే హీనంగా చూస్తున్నారు..

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కేజీబీవీ గురుకుల మోడల్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద సోమవారం నాయకులు, కార్యకర్తలు నల్ల చొక్కాలు దహించి వినూత్నంగా వేలాది మంది విద్యార్థులచే ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు, ఇ.కుళ్లాయి స్వామిలు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పది రోజుల పాటు ప్రతి హాస్టల్లో ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించి వారు ఎదుర్కొంటున్న సమస్యల వింటుంటే కన్నీరు మున్నీరు కావాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. నగరం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఎస్సీ హాస్టల్ మూతబడి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటికి నిధులు కేటాయించి మరమ్మతులు చేయక పోవడం సిగ్గు చేటన్నారు. అదేవిధంగా గుత్తి బీసీ మహిళా హాస్టల్లో 200 మందికి పైగా విద్యార్థినులు ఉంటే 11 రూములు మాత్రమే ఉన్నాయని తెలిపారు. జైళ్లలో వున్న ఖైదీలకు వంద రూపాయలకు పైగా రోజుకు బడ్జెట్ కేటాయిస్తుంటే హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు రూ.53లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండు చేశారు. జిల్లాలో చాలా హాస్టల్స్‌కు విద్యార్థులకు సరిపడ గదులు మరుగుదొడ్లు స్నానపు గదులు లేవని వాటిని నిర్మించాలని పేర్కొన్నారు. చాలా హాస్టల్స్‌లో ఫిల్టర్ వాటర్ ప్లాంట్, నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. హాస్టల్స్‌లో లేనటువంటి వార్డెన్లపైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. కేజీబీవీ గురుకుల మోడల్ హాస్టల్స్‌లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు నరసింహయాదవ్, వంశీ, మంజునాథ్ జిల్లా సహాయ కార్యదర్శులు వెంకట్ నాయక్, చందు, జిల్లా కార్యవర్గ సభ్యులు పవన్, నవీన్, వినోద్, రాజేష్, సమీర్, మురళి, పండు, రోహిత్, నాయకులు రజినీ, హర్ష, హేమంత్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణం చేపట్టాలంటే సుంకం కట్టాల్సిందే

లబ్ధిదారులపై వైసీపీ నేత ఆగడాలు

విశాలాంధ్ర–అనంతపురం రూరల్ : మండల పరిధిలోని చిన్నంపల్లి గ్రామపంచాయతీలో గల సర్వే నెంబర్ 83-4,11, 12ఉన్న ప్రభుత్వ భూమిలో దాదాపు వందల కుటుంబాలకు ఇంటినిర్మాణం కొరకు గత తెలుగుదేశం ప్రభుత్వం 2018లో ఇంటి పట్టాలు మంజూరు చేసింది. అయితే అక్కడ ఉన్న గత ప్రభుత్వ నాయకుడు 2018లోని పట్టాలు చెల్లవని లబ్దిదారులకు కేటాయించిన స్థలాల్లోకి వారిని రానివ్వకుండా బెదిరింపులకు గురిచేస్తూ... వ్యాపారాలు చేసుకుంటూ.. దాదాపు పేదలకు కేటాయించిన స్థలాలను కబ్జా చేసి 10సెంట్ల స్థలంలో ఏకంగా ఒక రాజ మహల్‌నే నిర్మించేసాడు. అంతటితో ఆగని వైసీపీ నేత నేడు అధికారంలో లేనప్పటికి దందాలు కొనసాగిస్తు... లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టకుండా.. బెదిరింపులకు గురిచేస్తున్నాడని సోమవారం అనంతపురం రూరల్ మండలంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఎరుకుల లక్ష్మన్న, 10 మంది బాధితులు ఫిర్యాదు అందజేశారు. రవీంద్రనగర్ (మటన్ మార్కెట్) నందు నివాసం ఉంటున్న కృష్ణమూర్తి భార్య సాలిమ్మకు సర్వే నంబర్ 83-4,11,12 లోని ఫ్లాట్ నెంబర్ 271ని 2018లో ప్రభుత్వం ఇంటి పట్టా మంజూరు చేసింది. ఆ స్థలం నందు ఇల్లు నిర్మించుకుంటుండగా వైసీపీ నాయకుడు వడ్డే పెద్దన్న అక్కడకు వచ్చి ఈ స్థలంలో ఇల్లు నిర్మించకూడదని అడ్డుకోవడంతోపాటు బెదిరించాడని, ఇంటి నిర్మాణం చేపడితే మీ.. అంతు చూస్తానని తీవ్రంగా బెదిరించినట్లు... ఒకవేళ ఇంటి నిర్మాణం చేపట్టాలంటే సుంకం చెల్లించాలిసిందేనని బాధితులు కృష్ణమూర్తి, సాలిమ్మ తాహసిల్దార్ ఎదుట వాపోయింది. మాకు ప్రభుత్వం ఇచ్చిన ఈ స్థలము తప్ప మరె స్థలము లేదని కూలీ పనులతో జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా పెద్దన్న పై తగు చర్యలు చేపట్టి నష్టపోతున్న బాధితులకు న్యాయం ఎస్ రాము, రాజు, సోమ్లా నాయక్, అనిల్ కుమార్, శంకరయ్య కోరారు.

పీఏబీఆర్‌కు 11 టీఎంసీల నీటిని అందించాలి

- 49 చెరువులను నీటితో నింపాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్

విశాలాంధ్ర–కూడేరు : పి.ఎ.బీ.ఆర్. 11 టీఎంసీలతో నీటితో నింపి జిల్లాలోని 49 చెరువులకు నీళ్లు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సిపిఐ జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డిలు అన్నారు. సోమవారం కూడేరులో సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ. పిఏబీ.ఆర్ ద్వారా చెరువులు నింపడమే కాక చివరి ఆయకట్టువరకు కూడా నీటిని అందించాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా ప్రాజెక్టు రాయలసీమ జిల్లాలలోని ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు తాగునీరు ఇచ్చేటువంటి మహత్తరమైన పథకం కాలువను వెడల్పు చేసి పదివేల క్యూసెక్కులకు పెంచాలని, లైనింగ్ పనులు ఆపి చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని.. కాలవలో పిచ్చి మొక్కలు మొలసి చివరి ఆయకట్టుకు వరకు నీళ్ల అందే పరిస్థితి లేదన్నారు. కాలువ పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. హంద్రీనీవా కాలువ ఉన్నా కూడా పంట కాలువలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకోసం హంద్రీనీవా కాలువను పదివేల క్యూసెక్కులకు పెంచి. 40 టీఎంసీల నికరజలాలను ఉమ్మడి జిల్లాలోని 3,45,000 ఎకరాలకు సాగు తాగునీరు అందించాలని దీంతో చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో బోరుబావులు ఊట చెరువులు పుష్కలంగా ఉండే అవకాశం ఉంటుందని వారన్నారు హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే లైనింగ్ పనులు చేపట్టాలన్నారు ఖరీఫ్ సాగు ప్రారంభమై మూడు నెలలు దాటిపోతున్న ఇంతవరకు 3 లక్షల 39 వేల హెక్టార్ల సాగుకు అవకాశమున్న కేవలం 64,0105 హెక్టార్ల మాత్రమే సాగు చేశారన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని 20 వేల రూపాయలు ఒకే విడతలో జమ చేయాలన్నారు. కేవలం మోడీతో కలిపి 5000 జమ చేసి 7వేల రూపాయలను రైతులకు అందజేశారు అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించము అని చెప్పి. నేడు బిగిస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు బిగింపు ను ఉపసంహరించుకోవాలని నేడు అన్ని విద్యుత్ సబ్‌స్టేషన్ల ముందు జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జె.మల్లికార్జున. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెరుగుసంగప్ప. రైతు సంఘం మండల కార్యదర్శి రమణ మండల సహాయ కార్యదర్శి మల రాయుడు సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు వెంకటేశులు పాల్గొన్నారు.

సీపీఐ 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర–కూడేరు : ఈనెల 12 13 తేదీలలో అనంతపురంలో జరుగనున్న సిపిఐ 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ తెలిపారు. సోమవారం ఆయన కూడేరులో సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితమే భారతీయులను బ్రిటిష్ బానిసత్వం నుండి విముక్తి కలిగించాలని, కులవివక్ష, మత మూఢవిశ్వాసాలను, నిరక్షరాస్యతను పారదోలేందుకు.. వీరోచిత పోరాటాలు నడిపిన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భావం రోజు నుండి సంపూర్ణ స్వాతంత్ర్యం సోషలిజం స్థాపన కష్టజీవుల రాజ్యస్థాపన లక్ష్యంగా ముందుకు సాగిన ఏకైక పార్టీ అన్నారు. అనంతపురం జిల్లాలో ఉద్యోగ కార్మిక సమస్యల సాధన సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు శాశ్వత పని. పని ఉన్నచోటే శాశ్వత ఉద్యోగాల కల్పన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలపై అనునిత్యం పోరాటం చేస్తున్న సిపిఐ జిల్లా మహాసభలకు మండలం నుండి అధిక సంఖ్యలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పేదలు అనుబంధ సంఘాలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కేశవరెడ్డి తాలూకా కార్యదర్శి జె.మల్లికార్జున. వ్య.కా.సం జిల్లా నాయకులు పెరుగునంగప్ప సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు రైతు సంఘం మండల కార్యదర్శి రమణ సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లరాయుడు, నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా..?

- ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర–శింగనమల : వర్షాలు కురవక పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి దాపురించిందని.. కూటమి పాలనలో దయనీయ స్థితిలో రైతులు ఉన్నారని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రణాళిక లేకపోవడం దురదృష్టకరమని, క్షేత్రస్థాయిలో ఎరువుల కొరత వేధిస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. చీనీ పంటకు గిట్టుబాటు ధరలేక తెచ్చిన అప్పులు తీరక రైతుల దుస్థితి అగమ్య గోచరంగా తయారైందని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతులను ఆదుకోకపోతే రైతులు అధోగతిపాలు కావాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అతివృష్టి, అనావృష్టి కారణంగా పెద్ద ఎత్తున జిల్లాలో రైతులు నష్టపోయారని, గత ఏడాదినుండి బీమా అందించలేదని, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని, ఈ ఏడాది కూడా ఖరీఫ్‌లో వర్షాలు కురవలేదని, జూన్, జూలై మాసాల్లో ఆశించిన వర్షాలు పడలేదన్నారు. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 8.50 లక్షల ఎకరాలు ఉంటే కేవలం 3.26 లక్షల మాత్రమే వివిధ పంటలు సాగు చేశారని, జిల్లా వ్యాప్తంగా 38 శాతం మాత్రమే సాగు చేస్తే అవి కూడా ఎండిపోయే పరిస్థితికి వచ్చాయన్నారు. వర్షాలు కురవక తాగునీరు, సాగునీరు కూడా దొరకక పల్లెల్లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. జిల్లాలో బోర్లలో నీరు అడుగంటి పోతోందని, ఉద్యానవన ఎండిపోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. బోర్ల కింద, హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా కింద వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేసుకుంటే యూరియా, డీఏపీ లభించడం లేదని. యూరియా కొరత లేదని ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఒక్క యూరియా మూట కూడా కనిపించ లేదన్నారు. ప్రైవేట్ వ్యాపారులు, అధికారులు కుమ్మక్కు కావడంతో యూరియా దొరడం లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో 46 మంది ఆత్మహత్య చేసుకున్నారని, కానీ ఇంత వరకు రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రసాయనాల గంధం పౌడర్‌ను నిషేధించండి

విశాలాంధ్ర–తాడిపత్రి : వినాయక నిమజ్జనంలో రసాయనాల పౌడర్ వాడకాన్ని నిషేధించాలని జైశ్రీరామ్ భక్తమండలి అధ్యక్షుడు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ భక్తులకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని గాంధీ కట్ట వద్ద నుండి పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు జైశ్రీరామ్ భక్తమండలి అధ్యక్షుడు నిచ్చెన మెట్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనంలో రసాయనాల పౌడర్లు వాడకం నిషేధించాలని, రసాయనాల పౌడర్‌ను షాప్ యజమానులు విక్రయించ రాదని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ రాబోవు వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు ఉత్సవాల అనంతరం పట్టణంలో సామూహిక వినాయక నిమజ్జనం నిర్వహించడం సబబే అన్నారు. అయితే ఈ నిమజ్జనంలో రసాయనాలు, గంధం పౌడర్, కెమికల్స్ చల్లుకోవడం వల్ల కళ్ళల్లో పడి కళ్ళ సమస్యలు, నోటిలోకి పోయి ఊపిరితిత్తుల సమస్యలు, క్యాన్సర్ తదితర వ్యాధులు వస్తాయన్నారు. దీంతో వినాయక నిమజ్జనంలో పాల్గొనే భక్తులకు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు వ్యాధులు కలుగుతాయి. కావున నిమజ్జనం నిర్వహించే ప్రతి ఒక్కరూ రసాయనాల, కెమికల్స్, గంధం పౌడర్‌ను వాడకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర–అనంతపురం: పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దామని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు సహకరించాలని జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి.శ్రీరాములు పేర్కొన్నారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రుద్రంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.సంధ్య ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. సిగరెట్లు ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం కావడంతో పాటు మనిషి ఆయుష్షు క్షీణిస్తోందని.. ప్రపంచవ్యాప్తంగా ధూమ పానం వినియోగంలో భారతదేశం రెండవ స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ బి.శ్రీరాములు, పిహెచ్ ఎన్, ఎంఎల్, హెచ్, పి.ఎస్, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

తాత్కాలిక డ్రైవర్ల నుండి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ ఆర్టీసీ డిపోలో దినసరి వేతనం కింద పని చేయుటకు డ్రైవర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని డిపో మేనేజర్ హంపన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగినవారు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, ఆర్టీవో ఆఫీస్ నుండి లైసెన్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు తీసుకొని తమకు అందచేయాలని పేర్కొన్నారు. తరువాత వైద్యుల ద్వారా ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాలని, దాని ఆధారంగా డ్రైవింగ్ పరీక్షకు పంపుతామని అందులో పాస్ అయిన వారిని దినసరి వేతనంపై డ్రైవర్‌గా నియమిస్తామన్నారు.

గ్రామ నౌకరు మృతి.. నివాళులు

విశాలాంధ్ర–యాడికి : మండల పరిధిలోని తూట్రాళ్లపల్లి గ్రామ పంచాయతీ గ్రామ నౌకరుగా విధులు నిర్వహిస్తున్న లింగాల రామకృష్ణ అనారోగ్యంతో మృతి చెందగా, సోమవారం సర్పంచ్ వైసీపీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని దళారులు కొనుగోలు చేసి అక్రమంగా బొలెరో వాహనంలో తరలిస్తుండగా సోమవారం విజిలెన్సు అధికారులు పట్టుకున్నారు. విజిలెన్సు సీఐ జమాల్బాషా తెలిపిన వివరాల మేరకు.. బొమ్మనహాళ్, విడపనకల్లు మండలాల్లోని పలు గ్రామాల్లో పేదల నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేసిన 50 క్వింటాళ్లు (100 బస్తాల) రేషన్ బియ్యాన్ని బొలెరో వాహనంలో విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామం నుంచి కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి పట్టణానికి తరలిస్తుండగా సోమవారం విజిలెన్సు అధికారులు దాడులు చేసి మండలం శ్రీరంగాపురం క్యాంపు వద్ద పట్టుకున్నారు. డ్రైవర్ నాగరాజు, బియ్యం వ్యాపారిఇ రామకృష్ణ, బొలెరో వాహనం యజమాని వీరభద్రస్వామిపై కేసు నమోదు చేశారు.

ఆర్‌డీటీ సంస్థను పునరుద్ధరించాలి..

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం : జిల్లా పేద ప్రజలను విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో ఆదుకుంటున్న ఆర్‌డీటీని పరిరక్షించడానికి అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం కంబదూరు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఆర్డిటీకీ ఎఫ్.సి.ఆర్.ఏ నిధుల పునరుద్ధరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. పేద బడుగు బలహీన వర్గాలకు నిస్వార్ధంగా సేవ చేస్తున్న ఆర్‌డీటీకి అండగా నిలవాలని టిడిపి, వైసిపి, సిపిఐ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.

5న వాట్సాప్ గవర్నెన్స్‌పై ర్యాలీలు నిర్వహించాలి

విశాలాంధ్ర–అనంతపురం: ప్రతినెల 5వ తేదీన అన్ని సచివాలయాల పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్‌పై ర్యాలీలను నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో జీఓఏపీ, మనమిత్ర - ప్రజల చేతిలో ప్రభుత్వం అనే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకురావడం జరిగిందని, 9552300009 అనే నంబర్ ద్వారా 200 లకు పైగా సేవలు అందిస్తామని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒకవేళ ఆరోజు సెలవు రోజైతే మరుసటి రోజు నిర్వహించాలన్నారు. ర్యాలీలలో వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరికల్చర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు కూడా ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించాలని, డీఎల్‌డీఓలు ర్యాలీల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, డీపీఓ నాగరాజునాయుడు, డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తకు రూ.లక్ష సాయం

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం మండలం యర్రంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మనోహర్ భార్య గంగమ్మ ద్విచక్ర వాహన ప్రమాదంలో తలకు బలమైన గాయాలయ్యాయి. అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మేజర్ సర్జరీలు చేయాలని వైద్యులు సూచించడంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు దృష్టికి విషయం తెలియగా వెంటనే బాధితురాలిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పారు. రూపాయలు అందజేశారు.

నేడు గుంతకల్‌లో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర–గుంతకల్లు : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కృషితో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సీడప్ వారిచే ఆగస్టు 5వ తేదీన ఎస్‌కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారని.. విద్యా అర్హత పదవ తరగతి నుండి ఇంటర్, డిగ్రీ, పీజీ, ఏదైనా డిగ్రీ కలిగి ఉండి 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల వయసు గలవారు అర్హులని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన 10 కంపెనీల వారు సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతాయని.. ఉదయం 9 గంటల లోపు గుంతకల్ పట్టణ ఎస్‌కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 8096763970 నంబరులో సంప్రదించాలన్నారు.

రెచ్చిపోతున్న చైన్ స్నాచర్స్

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం : మండలంలోని నారాయణపురంలో సోమవారం తెల్లవారు జామున ఇంట్లో తలుపులు తెరచి నిద్రిస్తున్న వెంకటలక్ష్మి అనే వృద్ధురాలిపై దాడిచేసి ఆమె మెడలోని 3.5 తులాల బంగారు మాంగల్య చైన్ ను దుండగులు లాక్కెళ్లారు. గట్టిగా కేకలు వేయగా దుండగులు పరారయ్యారు. సంఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే గ్రామంలో ఏడాది కిందట ఓ వ్యక్తి పెళ్లికి దాచి ఉంచిన డబ్బు, బంగారాన్ని దోచుకెళ్లారు. పోలీసులు చొరవ తీసుకుని దుండగులను గుర్తించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

యోగాలో గోల్డ్ మెడల్

విశాలాంధ్ర–ఉరవకొండ : జిల్లాస్థాయి యోగా పోటీలు ఈనెల 3వ తేదీన ఉరవకొండలోని సెంట్రల్ హైస్కూల్లో నిర్వహించగా ఈ పోటీలలో వజ్రకరూరు మండలం చిన్న హెూతురు హైస్కూల్‌కి చెందిన విద్యార్థులు వివిధ విభాగాలలో గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, యోగ మాస్టర్, గణిత ఉపాధ్యాయులు తాటికొండ వెంకట తెలిపారు. సోమవారం స్థానిక పాఠశాలలో విలేకరులతో మాట్లాడుతూ 10 నుంచి 14 సంవత్సరాల వారికి నిర్వహించిన యోగ పోటీలలో వివిధ విభాగాలలో నవీన్, వైష్ణవి, సంతోష్, చరణ్ గోల్డ్ మెడల్ సాధించగా దిలీప్ సిల్వర్ సాజిదా కాంస్య పతకాన్ని సాధించారన్నారు. ఈ విద్యార్థులు సెప్టెంబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల పిడి ప్రభాకర్ పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు రోగనిరోధక శక్తి

విశాలాంధ్ర–బొమ్మనహాల్ : పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంలా పనిచేస్తాయని, తల్లిపాల ప్రాముఖ్యంపై తల్లులకు అవగాహన కల్పించాలని తహసిల్దార్ ముని వేలు, ఎంఈఓ మల్లికార్జున తెలిపారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్దప్రపంచ తల్లిపాల వారోత్సవాలను సూపర్వైజర్ తిరుపాయి బాయి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు పోస్టర్లు విడుదల చేసి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తల్లిపాలు పిల్లలకు రోగ నిరోధక శక్తిగా పనిచేస్తాయని, బిడ్డ మానసిక ఎదుగుదలకు దోహదపడతాయని తెలిపారు. ఈ నెల 7వతేదీ వరకూ వారోత్సవాలు నిర్వహించాలని ఇంటింటికీ వెళ్లి తల్లిపాల ప్రాముఖ్యంపై అంగన్వాడి సిబ్బంది తెలియజేయాలన్నారు.

దూదేకుల సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర–తాడిపత్రి : పట్టణంలోని పుట్లూరు రోడ్డు, టిడిపి కళ్యాణ మండపం వద్ద ఉన్న దూదేకుల సేవా సంఘం కార్యాలయంలో సోమవారం దూదేకుల సేవా సంఘం గౌరవ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కుల పెద్దల సమక్షంలో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. ఈ సమావేశంలో దూదేకుల సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా కోటేగంటి హుస్సేన్ పీరా, సెక్రెటరీగా హెూనూరప్ప గారి హుస్సేన్ పీరా, ట్రెజరర్ గా గూడూరు మహబూబ్ సాబ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి దూదేకుల సేవా సంఘం బాధ్యతలు తమక అప్ప చెప్పినందుకు సంఘం కార్యవర్గ సభ్యులకు, కులస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే దూదేకుల సేవా సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, దూదేకుల సేవా సంఘం సభ్యులకు, ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తామని తెలిపారు.

తాగు నీటి కష్టాలు తీవ్రతరం

విశాలాంధ్ర–శింగనమల : మండల కేంద్రంతో పాటు, బండమీద పల్లి, శివపురం, తదితరగ్రామాల్లో తాగునీటి కష్టాలు తప్పలేదు, గత రెండు నెలల నుండి అధికారులకు పలుమార్లు విన్నవించినా ప్రయోజనం లేదు.. ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ ప్రజల కష్టాలు వినే పరిస్థితుల్లో లేడు.. ఫోన్లు చేస్తే లిఫ్ట్ చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఎన్నికల ముందు నాయకులు పేదలకు ఆశలను నెరవేసి గద్దెనెక్కిన తర్వాత మా బాధలను పట్టించుకునే దిక్కులేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటోల్లో బిందెలు తీసుకుని ఇతర ప్రాంతాలట నుంచి నీటిని తీసుకెళ్లాల్సిన పరిస్తితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

రెండు లారీలు ఢీ : ఒక డ్రైవరు మృతి

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం గడేకల్లు గ్రామం వద్ద నెల్లూరు -అంకోల జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున ఎదురెదురుగా వచ్చిన రెండు లారీలు వేగంగా వచ్చి ఢీకొనడంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జితేంద్ర కుమార్ అనే లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలాన్ని విడపనకల్లు పోలీసులు సందర్శించి గాయపడిన వారిని గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com కర్నూలు, మంగళవారం 5, ఆగస్టు 2025

రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలి

– 80 లక్షలతో వేస్తున్న సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని బస్టాండ్ సర్కిల్ నుండి సింగిరెడ్డిపల్లి కట్ట వరకు రూ.80 లక్షలతో నిర్మిస్తున్న డబల్ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ మండల టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. నాణ్యతగా ఎక్కడా రాజీ లేకుండా రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు వాడుకలోకి తీసుకురావాలని అధికారులకు, నాయకులు సూచించారు. అలాగే ఆర్ అండ్ బీ అతిథి గృహానికి సంబంధించిన స్థలం భవనాన్ని పరిశీలించారు, అలాగే బజ్జీలు, వేరుసెనగ కాయల బండ్ల దుకాణ దారులను మంత్రి ఆప్యాయంగా పలకరించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్,ఉత్తమ రెడ్డి, నిడిమామిడి,సహకార సంఘం చైర్ పర్సన్ లు చందమూరి గోపాల్ రెడ్డి, బెల్లాల చెరువు చంద్ర, డైరెక్టర్ నబీ రసూల్, వెంకట రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, గిరిధర్ గౌడ్, దేవా నరసింహులు, అశ్వర్థరెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, వెంకటేష్, పాల్గొన్నారు.

టీడీపీ బూత్ కన్వీనర్ మృతి.. మంత్రి నివాళులు

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని వడ్డి వారి వీధిలో కాపురం ఉంటున్న 234 బూత్ కో కన్వీనర్ బోయ రఘు అను టీడీపీ నాయకుడు, తెల్లవారుజామున గుండెపోటు తో ఆకస్మికంగా గుండె పోటుతో మృతి చెందాడు, విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ బోయ రఘు భౌతికకాయానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు, అనంతరం వారి తల్లిదండ్రులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 20 వేలు, అలాగే టీడీపీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్ రూ. 10వేలు, ,సుబ్బారెడ్డి రూ.10 వేల తక్షణ సాయం కింద ఆర్థిక సహాయాన్ని మంత్రి చేతుల మీదుగా మృతుడి తండ్రికి అందజేశారు. అలాగే తెలుగు దేశం పార్టీ తో పాటు, టిడిపి నాయకులు బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, భరోసా కల్పించారు.

నేషనల్ కరాటే చాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-ధర్మవరం : ఆగస్టు 3వ తేదీన బెంగళూరు లోని కదుగొండనహల్లిలో సీనియర్ గ్రాండ్ కన్వెన్షన్ వేదికగా జరిగిన నేషనల్ కరాటే చాంపియన్ షిప్‌లో 10 రాష్ట్రాల నుండి 2000 మంది శిక్షకులు హాజరయ్యారు. ఇందులో 50 కేజీల విభాగంలో ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల లో తృతీయ సంవత్సర విద్యార్థిని జి. నవ్యశ్రీ కట కుమితే విభాగంలో గోల్డ్ మెడల్, రిఫరీ మెమెంటో, ప్రశంసాపత్రం సాధించింది. జి.నవ్యశ్రీ ని కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, కోచ్ ఇనాయత్ భాష అభినందిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మల్లికార్జున మాట్లాడుతూ అఘాయిత్యాలను ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ కరాటే లాంటి శిక్షణను నేర్చుకుంటే వారికి స్వీయ రక్షణగా ఉపయోగపడు తుందని అంతే కాకుండా స్పోర్ట్స్ కోటాలో 3 శాతం రిజర్వేషన్ ఉండడం వల్ల విద్యార్థినుల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని చెప్పారు. ఇలాంటి వేల మంది శిక్షకులను ఎన్నో సంవత్సరాలుగా తయారుచేస్తున్న కోచ్ ఇనాయత్ భాషని, కరాటేను ప్రోత్సహిస్తున్న నవ్యశ్రీ తల్లి దండ్రులైన రంగనాయకులు, ప్రమీలను కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున అభినందించారు.

ఉచిత ఉపకరణాలకు ఎంపిక.. డీఈఓ కిష్టప్ప

విశాలాంధ్ర-ధర్మవరం: ఉచిత ఉపకరణాల ఎంపిక కోసం జరిగే ఇటువంటి కార్యక్రమాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకొని రావాలని, అప్పుడే దానికి తగిన ఉపయోగ ఉంటుందని డీఈఓ క్రిష్టప్ప తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజ్, ఎంఈఓ గోపాల్ నాయక్, సహిత విద్యా సమన్వయకర్త ఆనంద్ బాబు, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ నాగప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎల్సీకే పురములోని భవిత సెంటర్లో జరిగింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు రకరకాల పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నాయన్నారు. ఈరోజు జరుగుతున్న ఉచిత కృత్రిమ ఉపకరణాల ఎంపిక శిబిరం నిజంగా శుభదాయకమని తెలిపారు. తరపున భవిత సెంటర్లో చదువుకొన్న విద్యార్థులకు ఏ సమస్యలైనా పరిష్కరిస్తామని తెలిపారు. సమగ్ర శిక్ష పథకం ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సదుపాయాలు అలవెన్స్ గురించి అధికారులు తెలియజేయడం సంతోషకరమని తెలిపారు. ఇద్దరు డాక్టర్లు పిల్లల శారీరిక స్థితిని పరీక్షించారు. కార్యక్రమానికి చేనేకొత్త పల్లి, రామగిరి, రొద్దం, పెనుగొండ, ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, కనగానపల్లి నుండి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్ర వికాసానికి నాణ్యమైన విద్య

కలెక్టర్ టి.ఎస్.చేతన్

విశాలాంధ్ర-గోరంట్ల: విద్యార్థుల సమగ్ర వికాసానికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. సోమవారం గోరంట్ల మండలంలోని పాల సముద్రం సమీపంలో గల మాదక ద్రవ్యాలు, కస్టమ్స్, పరోక్ష పన్నుల జాతీయ అకాడమీ (నాసిన్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్ డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్) ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 2025 -26 విద్యా సంవత్సరానికి తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు , ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై తరగ తులను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని.. ఇందుకోసం కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసిందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ మాధ్యమ విద్యార్థులకు మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా భాషాపరంగా, అభ్యాసపరంగా వారిని సమానంగా తీర్చిదిద్దే ప్రయత్నం కొనసాగు తోందన్నారు. గ్లోబల్ స్థాయిలో ఎదగాలంటే ఇంగ్లీష్ బాషా సామర్థ్యం తప్పనిసరి అన్నారు. అదే సమయంలో తమ మాతృభాష తెలుగు మీద గౌరవం కోల్పోరాదన్నారు. విద్యార్థులురెండు భాషల్లోనూ చక్కటి ప్రావీణ్యం పెంపొందించేందుకు అధ్యాపకులు కృషిచేయాలన్నారు. పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌ల ద్వారా విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి శారీరక, మానసిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో సమాజం మొత్తం భాగస్వామిగా ఉండాలని సూచించారు, గతంలో జాతీయ రహదారి పక్కన కేంద్రీయ విద్యాలయానికి భూమి కేటాయించామని.. అయితే విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నాసిన్ వెనుక వైపు భూమిని కేటాయించి ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. అయినప్పటికీ హైవే ప్రక్కన ఉండే విద్యా సంస్థల కోసం భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యతో పాటు వారికి ఇష్టమైన క్రీడలలో రాణించడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాసిన్ జాయింట్ డైరెక్టర్ డి.సత్య దివ్య రమ్య, డిప్యూటీ డైరెక్టర్ ఈ.శేషు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.కృష్ణా రావు, గోరంట్ల తహశీల్దార్ మారుతి పాల్గొన్నారు

జీవితంపై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర - అగళి : జీవితం పై విరక్తి చెంది గొల్ల పుట్టాక్క అనే మహిళా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొన్నా సంఘటన దోక్కలపల్లి గ్రామం లో చోటుచేసుకొంది. ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన గొల్ల చిత్తప్ప భార్య గొల్లపుట్టక్క (52) చాలా రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నది. ఆదివారం 3న సాయంత్రం సుమారు 6:30 గంటలకు తన పత్తి పంట క్రాస్ చేయుటకు కూలి మనుషులు వచ్చినందున డబ్బులు ఇవ్వమని భర్తను అడగడం ప్రస్తుతం తన దగ్గర డబ్బులు లేవని తరువాత ఇస్తాను అని చెప్పగా ఆ విషయంలో తన భర్తతో వాదలాడుకుంది. అలాగే తనకున్న కడుపునొప్పికి బెంగళూరు ఈఎస్ఐ హాస్పిటల్‌లో చూపించిన కూడా నయం కాకపోవడం తో జీవితంపై విరక్తి చెంది పత్తి పంటకు వాడే పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి పోయింది. ఆమెను తుంకూర్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుమారుడు శివలింగ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ శ్రీరాములు కేసు దర్యాప్తు చేపట్టారు.

డయాలసిస్ సెంటర్‌లో అధునాతన సేవలు పేదలకు ఊరట

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పోతుకుంట రోడ్ వద్ద గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో గత సంవత్సరం 5 పడకలతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించామని, రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ఒక్క సంవత్సరంలోనే మరో 5 పడకల మిషన్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసి సేవలు ప్రారంభించామని తెలిపారు. హరీష్ బాబు ఆసుపత్రికి ప్రత్యేకంగా పర్యటించి నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంతకుముందు ప్రైవేట్ ఆసుపత్రులకు లేదా దూర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేదని ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన డయాలసిస్ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకొని పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా అత్యవసర వైద్య సదుపాయాలను విస్తరించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేకమంది పేద, మధ్యతరగతి, కిడ్నీ రోగులకు పెద్ద ఊరట లభిస్తోందన్నారు.

బిడ్డకు డబ్బా పాలు వద్దు..తల్లిపాలు ముద్దు

విశాలాంధ్ర-ఒడిసి రూరల్ : కొండకమార్ల ఫోర్త్ సెంటర్‌లో అంగనవాడీ కార్యకర్త భారతి ఆధర్వంలో తల్లిపాల వారోత్సవాలపై సోమవారం ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా అంగనవాడి టీచర్ మాట్లాడుతూ ఐసిడి సూపర్వైజర్ విజయకుమారి ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించారు. డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అంటూ ఫ్లేకార్డులు పట్టుకుని గ్రామంలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగనవాడీ హెల్పర్ సులోచన, గర్భిణులు, బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల ర్యాలీ..

విశాలాంధ్ర-బుక్కపట్నం: తల్లిపాల వారోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో సోమవారం అంగన్వాడి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ జయంతి మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు ఒక వరమని తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు, సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని తల్లిపాల విశిష్టతపై గర్భవతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన సెల్‌ఫోన్లు అందించాలి

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అమరాపురం, గుడిబండ మండలలో ఏడు సెక్టర్లలో 169 అంగనవాడి కేంద్రాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పౌష్టికాహారం, బాలింతలు గర్భిణీ స్త్రీలు అలాగే ఆరు సంవత్సరాల పిల్లల కు అందించే పౌష్టికాహారం సంబంధించిన వివరాలను మొబైల్ ద్వారా డేటా ఎంట్రీ చేస్తూ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులకు చేరవేస్తూ అంగనవాడీ పరిధిలోని సేవలను అందిస్తుంటున్నామని గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లోని అంగనవాడి కార్యకర్తలు తమ అందరికీ గత ప్రభుత్వంలో అందించిన సెల్ ఫోన్ మొబైల్ లు సరిగ్గా పనిచేయకపోవడంతో సోమవారం ప్రాజెక్ట్ పరిధిలోని అంగనవాడి టీచర్లు ఐసిడిఎస్ కార్యాలయం చేరుకుని తమకు అందించిన సెల్‌ఫోన్లను కార్యాలయం లో తిరిగి అందజేసి పోతున్నట్లు అంగనవాడీ కార్యకర్తలు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలకు బాలింతలకు ఇచ్చే పౌష్టిక ఆహారం సమాచారాన్ని రెండుసార్లు ఈ కేవైసీ చేసి ఫోటోలు తీసి అప్లోడ్ చేయవలసిన పరిస్థితి ఉందని 6 సంవత్సరాల పిల్లలకు తీసివేయాలని కోరారు.

దీంతోపాటు లబ్దిదారులకు ఓటిపి చెప్పడానికి కూడా చాలా ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి మంచి నాణ్యమైన సెల్ ఫోన్లను అంగనవాడీ కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో అంగనవాడీ కార్యకర్తల యూనియన్ అధ్యక్షులు మహాదేవమ్మ లక్ష్మి రెండు మండలాల అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేత్ర దానాలు స్వీకరణలో ధర్మవరం రెడ్ క్రాస్ ప్రథమ స్థానం

విశాలాంధ్ర-ధర్మవరం : ఉమ్మడి జిల్లాలలో నేత్రదానాల స్వీకరించు టలో ధర్మారం రెడ్ క్రాస్ సంస్థ ప్రథమ స్థానంలో కలదని సీనియర్ రెడ్ క్రాస్ సంస్థ డాక్టర్ నరసింహులు తెలిపారు. సోమవారం రేగాటిపల్లి రోడ్డు బోనాల శివయ్య తండ్రి మృతి చెందారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి రెడ్ క్రాస్ సంస్థ వారు అవగాహన కల్పించడంతో అనంతపురం రెడ్ క్రాస్ డొనేషన్ సెంటర్ వారు స్వయంగా ధర్మారానికి వచ్చి నేత్రాలను స్వీకరించారు. ఈసా ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ నాగభూషణం, బందారు చలం, తదితరులు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థి దాతృత్వం

విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలం పాలసముద్రం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి జాన్ రెడ్డప్ప ఆధ్వర్యంలో పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థిబాలప్ప గారి నరేష్ తాను చదివిన పాఠశాలలోని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చి గుర్తింపు కార్డులను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్రధానో పాధ్యాయులు నీలం అశోక్ మాట్లాడుతూ వీటిని తయారు చేయడానికి అయ్యే ఖర్చును ఏర్పాటుచేసిన బాలప్ప గారి నరేష్‌ను అభినందించారు. ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తుల భాగస్వామ్యం, సహకారం ఇదేవిధంగా ఉండాలని తెలియ జేశారు. పాఠశాల ఉపాధ్యాయులు జయ చంద్రనాయక్, నాగలీల, సంప్రీతి బాయి, సునంద, పాఠశాల విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

18,19న జాబ్ మేళా

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రస్తుత పోటీప్రపంచంలో ఉద్యోగాల కల్పన అనేది ఒక వరం లాంటిది అని, అందివచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 నుండి 2025 వరకు డిగ్రీ/బిటెక్ పూర్తి చేసిన విద్యార్థుల కోసం ఆగస్టు 18,19వ తేదీలలో కళాశాలలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని, ఇందులో ఫిన్ ఇన్ఫోకాం, పలు కంపెనీలు ప్రతినిధులు పాల్గొంటున్నారని, 1.8 లక్షల నుండి 3.8 లక్షల మధ్యన ప్యాకేజీ ఉంటుందన్నారు. జాబ్‌మేళా కోసం ఇండక్షన్ క్లాసెస్ కూడా నిర్వహిస్తామన్నారు. ఈ నెల 11,12,13వ తేదీలలో హైదరాబాద్ నుండి కంపెనీ ప్రతినిధులు వచ్చి కళాశాలలో ఉచిత ట్రైనింగ్ ఇస్తారని తెలిపారు. విద్యార్థులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్ అధ్యాపకులు శ్రీనివాసులు, జయకృష్ణ,కృష్ణయ్యపాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన ..

విశాలాంధ్ర-ధర్మవరం: మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వ్యక్తి జీవితాలను దుర్భరంగా మారుస్తాయని ఎక్సైజ్ అధికారిని చంద్రమణి గంజాయి, కొకైన్, హెరాయిన్ నాటు సారా వల్ల కలుగు దుష్పరిణామాల గురించి ధర్మవరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాటివల్ల కలుగు నష్టాలే అధికంగా ఉన్నాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కళాశాల ప్రిన్సిపాల్ వై.ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై. కె.నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సి.కుల్లాయి రెడ్డి, అధ్యాపక, హెచ్ఐవి సిబ్బంది పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ధర్మవరం విద్యార్థుల ప్రతిభ..

విశాలాంధ్ర-ధర్మవరం : కరాటేలో తమ నైపుణ్యాన్ని ప్రతిభను కనపరిచి మంచి గుర్తింపు తేవడం జరిగిందని కరాటే కోచ్ మాస్టర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల బెంగళూరు ఎంసీఏ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జపాన్ షటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి కరాటే పోటీలలో నిర్వహించగా ధర్మవరం మల్టీ స్టార్ బుడోకాన్ కరాటే అకాడమీ 16 విద్యార్థులు పాల్గొని, జి.నవ్య శ్రీ కటా విభాగంలో బంగారు పతకం, కుమిటే విభాగంలో గోల్డ్ మెడల్ పి. మహీధర్ కటా విభాగంలో గోల్డ్ మెడల్ కుమిటే విభాగంలో గోల్డ్ మెడల్ ఎన్. అఫ్రోజ్ కటా విభాగంలో గోల్డ్ మెడల్, ఏ.ఉదయ్ కుమార్ కటా విభాగంలో గోల్డ్ మెడల్, కుమితే విభాగంలో గోల్డ్ మెడల్ వై. శర్విన్ రెడ్డి కటా విభాగంలో గోల్డ్ మెడల్ కుమితె విభాగంలో గోల్డ్ మెడల్ జి. నాని, కటా క్యుమితే గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులు ఆర్గనైజర్ వారి చేతుల మీదుగా పిల్లలకు మెడల్స్ అండ్ సర్టిఫికెట్స్ అందజేస్తామన్నారు. ఇంకా మరెన్నో జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి వరకు పిల్లలకు తీర్చిదిద్దుతానని అలానే ప్రస్తుతం స్పోర్ట్స్ కోటాలో కూడా మూడు శాతం రిజర్వేషన్ ఉంటుందని గుర్త చేశారు. అఘాయిత్యాలను ఎదుర్కోవాలంటే కరాటే వంటి విద్యను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని తెలిపారు.

ఉచిత కుట్టు మిషన్ -శిక్షణా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర -నల్లమాడ: మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ సమీపంలో ఉచిత కుట్టు మిషన్ సెంటర్ కేంద్రాన్ని ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు న్యాయవాధి సుబ్బరాజు గుప్త సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన విధానంలో మార్పు వస్తే మానసికంగా దృఢంగా ఉంటారని వారు తెలిపారు. కుట్టు మిషన్‌తో మీ జీవన విధానం పెంపొందించు కోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు ఐ వీడి కోఆర్డినేటర్, కే శ్రీనాథ్, సిటియల్ ట్రైనర్, బి.కవిత డబ్ల్యూ ఈసి ట్రైనర్, పి.అంజనమ్మ, సబ్ సెంటర్ ట్రైనర్, ఆర్ ఎస్ ఎస్ అంచల్ మహేంద్ర నాయక్, మహిళలు పాల్గొన్నారు.

పండ్ల మొక్కలు నాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-పెనుకొండ: పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ప్రిన్సిపల్ డా. జెవివి ఎన్ కేశవరావు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రీ సత్య సాయి సేవా సమితి పెను కొండ శాఖ వారు అందజేసిన మామిడి, పనస పండ్ల మొక్కలను నాటారు. ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ పండ్ల మొక్కలు నాటడం ద్వారా పక్షులు వివిధ రకాల జంతువు లకు ఆహారం లభించే అవకాశం ఉందని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. కె.జయప్ప మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత తీసుకొని పర్యావరణ సమతుల్యతలో భాగం కావాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎన్సీసీ అధికారి హరి ప్రసాద్, రామాంజనేయులు, కదిరప్ప చెన్నకేశవులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-పెనుకొండ : ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే సుదర్శన్ అధ్యక్షతన ప్రభుత్వ కంటి వైద్య నిపుణులు డాక్టర్ బి.శ్రీనివాసులు ఆప్తమాలిక్ ఆధ్వర్యంలో సోమవారం జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్ష నిర్వహించారు. దాదాపు 100 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో దాదాపు 25 మందికి దృష్టిలోపం ఉన్నట్టుగా గుర్తించడం జరిగింది. దృష్టి లోపం ఉన్న వారికి ఉచిత కంటి అద్దాలను ప్రభుత్వం అందజేస్తుందని శ్రీనివాసులు, తెలిపారు. కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ నోడల్ ఆఫీసర్ వి.జయప్రకాశ్, బషీర్ అహ్మద్, మూర్తి, రామచంద్రయ్య, సుధారాణి పాల్గొన్నారు

శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ

విశాలాంధ్ర-అమడగూరు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు సోమవారం శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టాపనకై మండలంలోని పలువురు నాయకులు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు కుంచె గోపాల్, సప్లయర్ రమేష్, ఐ.రాము, షబ్బీర్, జనార్ధన, వెంకటరమణ, జై చంద్ర, శ్రీరాములు పాల్గొన్నారు.

రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడుతున్న మహిళను కాపాడిన పోలీసులు

విశాలాంధ్ర-పెనుకొండ: రొద్దం మండల పరిధిలోని బూదిపల్లి గ్రామానికి చెందిన జయమ్మ కుటుంబ కలహాలతో అను ఆమె రైలు కింద పడుతూ ఉంటే రక్షించి ఆమెకు కౌన్సిలింగ్ ఇవ్వడానికి స్టేషన్కు తీసుకువచ్చి స్టేషన్ లో ఆమె యొక్క విశేషాలను అడిగి తెలుసుకుని ఆమె బంధువులకు కుటుంబ సభ్యులకు అప్పజెప్పాలని ఉద్దేశంతో ఆమెకు ఎస్సై భువనేశ్వరి ఏఎస్ఐ నాగరాజు పోలీస్ కానిస్టేబుల్ రంగప్ప కౌన్సిలింగ్ ఇచ్చి బంధువులకు అప్పచెప్పారు.

ఘనంగా వెంగముని స్వామి ఆరాధన

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ముదిగుబ్బ మండలం టిఎస్ పాలెం గ్రామంలోని వెలసిన వెంగముని స్వామి ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. నలు మూలల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. తదనంతరం స్వామి వారిని ఆ గ్రామంలో ఊరేగింపు చేశారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సీఐ శ్యామ్ రావు ఆధ్వర్యంలో ఎస్ఐ రాజశేఖర్ తన పోలీస్ సిబ్బందితో వెంగముణి స్వామి ఆరాధన మహోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించారు.

ఆర్‌డీటీని రెన్యువల్ చేయాలి..

విశాలాంధ్ర-అమడగూరు: ఆర్డిటి స్వచ్ఛంద సంస్థను కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేసే విధంగా పై అధికారులకు, కలెక్టర్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలని సోమవారం గ్రీవెన్స్ డేలో తహసీల్దార్ రామనాథరెడ్డికి అందజేశారు. ఆర్డిటి లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మండల బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి ఫ్లకార్డులతో ర్యాలీగా ఆర్‌డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. గత 50 సంవత్సరముల నుండి ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద ప్రజలను గుర్తించి వారికి ఉన్నత విద్యతో పాటు ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించి, అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి కోసం బత్తలపల్లి, అనంతపురంలలో ఆర్ డి టి వైద్యశాల లను నిర్మించారని, రైతులకు పాడి ఆవులను, వ్యవసాయానికి పరికరాలను, పనిముట్లను, చెక్ డ్యాంలను నిర్మించి, ఎన్నో రకాలుగా ఆదుకున్నారని అన్నారు. ఆర్డిటి యాజమాన్య సిబ్బంది, లబ్ధిదారులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష..

అంగన్వాడి సూపర్వైజర్ సన్నక్క..

విశాలాంధ్ర-అమరాపురం: తల్లిపాలే బిడ్డకు శ్రీరామ రక్ష వంటిదని గుడిబండ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సూపర్వైజర్సన్నక్క పేర్కొన్నారు. అమరాపురం మండలపరిధిలోని తమ్మడేపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడీ సెంటర్‌లో ప్రపంచ తల్లి పాలవారోత్సవాన్ని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజార్ సన్నక్క హెల్త్ కమ్యూనిటీ ఆఫీసర్ సౌమ్య (సి హెచ్ఓ) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ప్రతి తల్లులు బిడ్డకు తల్లిపాలు తాగించడానికి అలవాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారం ఉపయోగం గురించి గర్భిణులు, బాలింతలకు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వం బాలింతలకు గర్భవతులకు అంగన్వాడీ కేంద్రాలలో మంచి పౌష్టికమైన ఆహారాన్ని వారికి అందిస్తామని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలోఅంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి లక్ష్మి దేవి, పద్మ గర్భవతులు బాలింతలు అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 5, ఆగస్టు 2025

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని జర్నలిస్టులు ఇంచార్జ్ తహసిల్దార్ సోమశేఖర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని, జర్నలిస్టులకు ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. అంతేకాకుండా జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి ఇండ్లు నిర్మించాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించి, జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కత్తి రామంజి, గద్దం ప్రసాద్, మధు, సంజీవ, వినోద్, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యదర్శికి ఘన సన్మానం

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని బిజెపి కార్యాలయం వద్ద సోమవారం బిజెపి రూరల్ మైనార్టీ మోర్చా అధ్యక్షులు జమాల్ వలి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి పొందిన మైదుకూరు ఆంజనేయులుకి శాలువా కప్పి పూలమాలవేసి, మిఠాయి తినిపించి ఘనంగా సత్కరించారు. ఆంజనేయులు మాట్లాడుతూ బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు యు. కృష్ణమోహన్ రాజు, ప్రధాన కార్యదర్శి జె.ఓబిరెడ్డి, చంద్ర, మున్నా, మహబూబ్ భాషా, అమీన్, ఎమ్మార్పీఎస్ నాయకులు జి. లక్ష్మినారాయణ, హెచ్. లక్ష్మి నారాయణ, ఆర్.వాసు పాల్గొన్నారు.

అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారము ప్రతిభావంతులకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలని జై భీమ్ వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజనేయులు తాసిల్దార్ సోమశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జై భీమ్ రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు సాకే ఓబులేసు ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, బలహీన వర్గాలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు. అలాగే 2016 దివ్యాంగుల చట్టం ప్రకారము దివ్యాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతిభావంతులు మద్దిలేటి పాల్గొన్నారు.

నేటి చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి ట్రాక్టర్‌తో తరలిరండి

విశాలాంధ్ర-అగళి : మడకశిర పట్టణంలో మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే చంద్రన్న సుఖీభవ ??కార్యక్రమానికి ట్రాక్టర్ తో తరలిరావాలని మండల పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి సింగిల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పా కంచు యాదవ్,మండల్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ మండల తెలుగు యువత అధ్యక్షులు గోవిందరాజు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిఆదేశాల మేరకు మడకశిర పట్టణంలో మంగళవారం ఉదయం 10 గంటలకు అగళి మండల రైతులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ తమ ట్రాక్టర్లతో చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి ట్రాక్టర్ ర్యాలీకి విధిగా తెలుగుదేశం పార్టీ సీనియర్, సింగల్ విండో అధ్యక్షులు, లీడర్లు జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు మాజీ కన్వీనర్ అనుబంధ సంఘాల నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు, ప్రజా ప్రతినిధులు తప్పకుండా రావాలని టీడీపీ కార్యకర్తలు అందరూ తెల్లచొక్కాతెల్ల పంచ ఆకుపచ్చ రుమాల ధరించి రావాలని కోరారు.

చిత్తశుద్ధితో పనిచేయండి..

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి, సిఆర్,పిఐఈఆర్, పిటిఐ, ఎమ్మార్సీ సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మీరు ఎలాగోలా పనిచేసుకుపోయారో తెలియదు ఇకనుండి రెగ్యులర్ విధిగా పనిచేయాలని ఆదేశించారు. ఇప్పటినుండి ఏ ఒక్క పాఠశాలలో కూడా ఎలాంటి సమస్య రాకుండా చూడవలసిన బాధ్యత మనందరి పైన ఉందని అలాగే మన మండలానికి మంచి పేరు తీసుకురావాలని కార్యాలయంలోని సిబ్బందికి సూచించారు.

తల్లిపాల వారోత్సవాల పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ను సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో అంగన్వాడి సూపర్వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో అధికారులు విడుదల చేశారు. అంగన్వాడీ సూపర్వైజర్ విజయకుమారి మాట్లాడుతూ... తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 7 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో చేపడుతున్నట్లు చెప్పారు. పిల్లల ఎదుగుదల, పిల్లలో వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు తల్లిపాలు ఎంతో పని చేస్తాయన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డలకు తల్లి ముర్రుపాలను తప్పనిసరిగా తాగించాలన్నారు. ముర్రు పాలే బిడ్డకు మొదటి టీకా అన్నారు. నెలవారీ టీకాలను తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తహసీల్దార్ శ్రీనివాసుల రెడ్డి, ఎంపీడీఓ శివరాం ప్రసాద్ రెడ్డి, ఐకెపి ఏరియా కోఆర్డినేటర్ రవీంద్ర, ఎంఈఓ సురేష్, అంగన్వాడీ కార్యకర్తలు కళావతి, అఖిల, తదితరులు పాల్గొన్నారు.

డిపార్ట్‌మెంట్ ఫోన్లను తిరిగిఇచ్చేసిన అంగన్‌వాడీ కార్యకర్తలు

విశాలాంధ్ర-అమరాపురం : మండల వ్యాప్తంగా ప్రభుత్వం గతంలో అంగన్వాడి సెంటర్లకు అందించిన డిపార్ట్మెంట్ ఫోన్లు సక్రమంగా పనిచేయడం లేదని వాటిని తీసుకొని వేరే సెల్‌ఫోన్లను అందజేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలు కోరారు. సోమవారం గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్టుపరిధిలో పనిచేస్తున్న అమరాపురం మండలాలకు చెందిన మొత్తం అంగన్వాడీ కార్యకర్తలు డిపార్ట్మెంట్ ఫోన్లను గుడిబండ ప్రాజెక్ట్ సిడిపిఓ కార్యాలయానికి అందజేసినట్లుఅంగన్వాడి యూనియన్ ప్రతినిధి, నాగమణి, తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మాకు ఇచ్చిన సెల్ ఫోన్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి పనులు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని.. లబ్ధిదారులకు సక్రమంగా న్యాయం చేయడంలేదని, ఈకేవైసీని తీసివేసి తమకు మామూలుగా బాలింతలకు గర్భవతులకు పిల్లలకు పౌష్టికాహార అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని న్యాయం చేయాలనికోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండు యాపుల్లో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఒక యాప్, ఈకేవైసీని తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తల్లి ముర్రుపాలు బిడ్డకు రక్షణ

ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జే.పద్మావతి

విశాలాంధ్ర-గుంతకల్లు: తల్లి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జే.పద్మావతి అన్నారు. సోమవారం కొత్తకొట్టాలా 2 అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జే పద్మావతి హాజరై ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు పట్టించడం వల్ల తల్లికి గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటాయని అన్నారు తల్లి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకాగా అని బిడ్డ ఆరు నెలలు వరకు కేవలం తల్లి పాలు పట్టించాలని అన్నారు. అంతకుముందు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మి చేత తల్లిపాలు పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విద్య, ఎమ్మెస్ కేఎస్ సబియా, తేజస్విని, ఏ డబ్ల్యుడబ్ల్యు బృందా, ఏడబ్ల్యుహెచ్ హేమలత, ఆశా వర్కర్లు కీర్తి, గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

విశాలాంధ్ర-అనంతపురం: ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు - 2025ను ఘనంగా నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు - 2025 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 01వతేదీ నుండి 07 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలును జిల్లాలో నిర్వహించాలన్నారు. తల్లి పాలు బిడ్డ హక్కు అని, తొలి టీకా, జీవితానికి కవచం - ఆరోగ్యభవితకు బలమైన పునాది అని, తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు, తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా రక్షణ లభిస్తుం దన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణా రెడ్డి, ఐసిడిఎస్ పీడి నాగమణి, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, మల్లికార్జునుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 463 అర్జీలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ఎలాంటి పెండింగ్ లేకుండా గడువుతీరక ముందే సకాలంలో, ఎప్పటికప్పుడు అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా పరిష్కరించాలన్నారు.

విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థితిలోకి రావాలి

ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మండల కేంద్రంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాల ప్రభుత్వ కార్యాలయాలను సోమవారం ఆకస్మి తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ప్రతి తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు, ప్రతి విద్యార్థి బాగా చదువుకొని మంచి ఉన్నత స్థితిలోకి రావాలని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని కొన్ని మరుగుదొడ్లకు తలుపులు సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడికి ఆసుపత్రికి వచ్చిన పేషంట్లకు సరైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రి అంతా తిరుగుతూ ముఖ్యంగా పేషెంట్లు అడ్మిట్ అయ్యే వార్డుని, మెడిసిన్ భద్రపరచు గదిని పరిశుభ్రంగా పెట్టుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం కమలపాడు రోడ్డు లోని ముస్లిం షాదీ ఖానాను, సంత మార్కెట్లోని వారపు సొంత కళ్యాణ మండపంలో పరిశీలించి వాటి నిర్మాణానికి మరియు మెయిన్ రోడ్ నుండి సంత మార్కెట్‌కు వెళ్లే దారి అంతా బురదమయం కావడంతో సీసీరోడ్డుకు తగిన నిధులు విడుదల చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, సొసైటీ సింగిల్ విండో అధ్యక్షులు చలమారెడ్డి విజన్ స్కూల్ విద్యాసంస్థల అధినేత విశ్వనాథ్, గుండా నారాయణ స్వామి, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు తాండ్ర విక్రమ్, రవి కుమార్ రెడ్డి బీసీ సెల్ మండల కన్వీనర్ తిరంపురం నీలకంఠ, మాజీ ఎంపిటిసి దడియాల ఆది, టిడిపి నాయకులు ఆదినారాయణ ,నాగ శేఖర్, చాంద్ బాషా తెలుగు యువత నాయకుడు కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు మండల అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

మున్సిపల్ స్కూల్ స్వీపర్లు, వాచ్‌మెన్లకు న్యాయం చేయాలి.. ఏఐటియుసి డిమాండు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంతపురము నగరపాలక సంస్థ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు, వాచ్మెన్ల ఆరు నెలల పెండింగ్ జీతాలు వెంటనే మంజూరు చేయాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండు చేశారు. సోమవారం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని కలసి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించిన అనంతరం రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ స్కూల్స్‌లో స్వీపర్లు, వాచ్‌మెన్లు దశాబ్దాల పాటు పనిచేస్తున్న పార్టైమ్ కంటింజెంట్ వర్కర్లకు 4 వేలు వేతనం ఇస్తున్నారన్నారు, వీరు ప్రతిరోజూ రెండు గంటలు పనిచేయాల్సి ఉండగా హెచ్ఎంలు మాత్రం రోజంతా పనిచేయాలని లేదంటూ ఏదో ఒక సాకుతో తొలగిస్తామని బెదిరిస్తున్నారన్నారు, వేతనాలు బిల్లులు పెట్టే విషయంలో ఆ సెక్షన్ చూస్తున్న వారు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఇప్పటికే 6 నెలల వేతనాలు బకాయి ఉందన్నారు. కార్మికులు చెప్పులు అరిగేలా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఖాతాల్లోకి నేరుగా వేతనాలు వేయాలని ఇదివరకు పనిచేసిన కమిషనర్లకు ఎన్ని దఫాలుగా విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇప్పుడున్న కమిషనర్ సానుకూలంగా స్పందించినా ఆ ప్రాసస్ సెక్షన్‌లో జరగడం లేదన్నారు. బకాయి ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని వేతనాలు కార్మికుల ఖాతాల్లో నేరుగా జమచేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, స్కూల్ స్వీపర్లు, వాచ్‌మెన్ల నాయకులు రఫీ, అసేన్, శివా, కుళ్ళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

పిఆర్సీ కమిషన్‌ని నియమించి ఐర్ వెంటనే ప్రకటించాలి

-ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సానే రవీంద్రారెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పిఆర్సి కమిషన్ నియమించి ఐర్ వెంటనే ప్రకటించాలని ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సానే రవీంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఏపిటీఎఫ్ ధర్మవరం పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిఎస్ఆర్ బాలుర మరియు బాలిక ఉన్నత పాఠశాలలో శివానగర్, శాంతినగర్ ఉన్నత పాఠశాలల నందు సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నూతన పిఆర్సి 2023 జూలై 1వ తేదీ నుండి అమలులోకి రావలసి ఉన్నప్పటికీ ఇప్పటికి రెండు సంవత్సరాలు ముగిసినప్పటికీ పిఆర్సి కమిషనర్ నియమించకుండా, నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగ లోకానికి తీవ్ర నిరాశకు గురిచేస్తోంది అని మండిపడ్డారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పిఆర్సి కమిషనర్ ను నియమించి మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. బదిలీలు, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల పొజిషన్ ఐడిల సమస్యను పరిష్కరించి వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పట్టణ శాఖ అధ్యక్షులు ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటికీ మూడు డి.ఏలు బకాయి ఉన్నపటికీ ఒక్క డీఏ కూడా ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రెండు డి.ఏలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ బోధినేతర పనులను రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు, ట్రాన్సర్ ,ప్రమోషన్స్ జరిగి రెండు నెలలు కావస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేదని వెంటనే ఈ సమస్యను పరిష్కరించి జీతాలు త్వరితగతిన అందివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, రమేష్ బాబు, అమానుల్లా, గోపి, వెంకటేష్, శేఖర్, అంజి నాయక్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం అక్కచెల్లెమ్మలకు ఎంతో ప్రాధాన్యత

గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

విశాలాంధ్ర-గుంతకల్లు: కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలం నుండి ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ఈ సందర్భంగా 36 37 వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, ఆయన సహోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి హాజరై, ముందుగాఎమ్మెల్యే వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలం నుండి ప్రజలకు చేసిన మంచిని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటినీ ఒక్కోటిగా నెరవేరుస్తూ వస్తున్నారునీ అన్నారు. అవ్వ తాతలకు 4000పెన్షన్, మహిళలకు సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు, ముఖ్యంగా సూపర్ సిక్స్‌లో తల్లికి వందనం, రైతన్నకు అండగా నిలిచేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 7000రూపాయలు రైతన్నల ఖాతా లో జమ చేశారునీ అన్నారు. ఇంతకుముందు ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో ఇంట్లో ఒకరికి మాత్రమే డబ్బులు ఇచ్చేవారు ఇప్పుడు కూటమి ప్రభుత్వం లో నారా చంద్రబాబు నాయుడు ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది కి డబ్బులు ఇచ్చి పేద కుటుంబాలకు ఎంతో మంచి చేసారని అన్నారు.అలాగే వైసీపీ ప్రభుత్వం రైతన్నకు 7500 మాత్రమే ఇచ్చేది ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం రూ.14 వేలు ఇస్తుందని గుర్తు చేశారు. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం కూడా అమలు చేస్తారు ఇంక మిగిలిన హామీలు కూడా త్వరలోనే నెరవేర్చి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన చిత్త శుద్ధిని నిరూపించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం టిడిపి జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ హిమబిందు, టీడీపీ సీనియర్ నాయకులు కేసి హరి, బందారు ఆనంద్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, సప్లయర్ హనుమంతు 36,37 వాడి ఇంచార్జ్ చికెన్ జగన్, రవి గుంతకల్లు పట్టణ, మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉన్న ఆర్‌డీటీని కాపాడండి..

ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సాకే గోవింద్

విశాలాంధ్ర-పామిడి: పేద ప్రజల అందరికీ ఉచిత విద్య, వైద్య, గృహాలు, మొక్కలు,డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ పరికరాలు నిర్మిస్తున్న ఆర్‌డీటీ సంస్థను కాపాడాలని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సాకే గోవింద్ డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ సర్కిల్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్డిటి సేవా కార్యక్రమాలతో పేదలు అభివృద్ధి చెందారని, సంస్థపై ఆంక్షలు విధించి, ఇబ్బందులు పెట్టడాన్ని ఖండించారు. అనంతరం ఇన్చార్జి తహసీల్దార్ ఉషారాణికి వినతి పత్రం అందజేశారు. మీడియా ద్వారా రమేష్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ కి మూడు సంవత్సరాల క్రితం ఎఫ్. సి. ఆర్. ఏ. (ఎఫ్‌సిఆర్‌సి) ను రద్దు చేసింది. ఆర్డీటీ బ్యాంకు అకౌంట్స్ సీజ్ చేసింది. విదేశీ నిధులతో ఆర్డీటీ 55 సంవత్సరాలుగా ఉమ్మడి అంతపురము జిల్లా లో 63 మండలాలు లో గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న ఏకైక సంస్థ. పేద ప్రజలకు 87,000 ఇండ్ల నిర్మాణం చేసింది. 55,000 బాత్ రూమ్ లు, టాయిలెట్ లు నిర్మాణం చేసింది. 5,135 చెక్ డామ్స్ నిర్మాణం చేసింది. కళ్యాణదుర్గం, కణేకల్లు, బత్తలపల్లి హాస్పిటల్స్ నిర్మాణం చేసి ప్రతి ఏడాది 8,50,000/- మందికి ఉచితంగా వైద్యం అందిస్తున్నది. 60,000/- మందికి సర్జరీలు చేస్తోంది. 3,500 గ్రామాలు, 3,000 మంది ఉద్యోగులు తో 4,50,000 కుటుంబాలకు సేవలు అందిస్తున్నది. కోటి తొమ్మిది లక్షల పండ్ల మొక్కలు పంపిణీ చేసింది. 1,10,000/- ఎకరాలు లో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ పరికరాలు రైతులకు ఉచితంగా పంపిణీ చేసింది. 37,000 రైతులకు సహాయం చేసింది. 43,000 సైకిల్స్ బాలికలకు ఉచితంగా పంపిణీ చేసింది. వికలాంగులకు 1,800/- మంది కి మూడు పాఠశాలలు నిర్మించి వారికి విద్యా, వైద్యం, వసతి సౌకర్యాలు కల్పించారు. వేలాది మంది వికలాంగులకు ఉపాధి కల్పన, వివిధ రంగాల్లో స్థిరపడే అవకాశాలు కల్పించింది. వేలాది పేద కుటుంబాలకు మేకలు, గొర్రెలు, ఆవులు, గేదెలు పంపిణీ చేసారు అని అన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనంతపురం : వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.నాగరాజు డిమాండ్ చేశారు. స్థానిక శ్రీనివాసనగర్‌లో ఉన్న యూనియన్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు సంబంధించి 12వ పిఆర్సి కమిటీని వెంటనే నియమించి 90 శాతం ఐ ఆర్ ప్రకటించాలని పేర్కొన్నారు. ఉద్యోగులు బకాయిలు విడతల వారీగా చెల్లించాలని పెండింగ్ డీ.ఏలు వెంటనే విడుదల చేయాలన్నారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖలో గత ప్రభుత్వం తీసుకొని వచ్చిన 143 జీవో ని వెంటనే రద్దు చేయాలని సీనియర్ ఏఎన్ఎంల రీ డిప్లయ్మెంట్ రద్దుచేసి యధా స్థానాలకు పంపాలని, వారికి ఏఎన్ఎం నుండి జిఎన్ఎమ్ ప్రమోషన్లను కల్పించి 115 జీవోని అమలు చేయాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి ఎఫ్‌టిఏ రెగ్యులర్‌గా చెల్లించేటట్లు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. సూపర్వైజర్ ప్రమోషన్లను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి.మల్లికార్జున జిల్లా ప్రధాన కార్యదర్శి పైడి మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు నాగశంకర్, కార్యవర్గ సభ్యులు ప్రకాష్, పాల్గొన్నారు.

జీతాలు పెంచాలని ధర్నా

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు చేస్తున్న క్లాప్‌మిత్ర కార్మికులు జీతాలు పెంచాలని కోరుతూ సోమవారం కార్మికులు స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్మికులు మాట్లాడుతూ పారిశుధ్యపనులు చేస్తున్న దళిత, నిరుపేదలైన క్లాప్ మిత్రులకు కేవలం 6వేలు మాత్రమే జీతాలు ఇస్తున్నారని దీనివల్ల కుటుంబ పోషణ భారం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో ఉంచుకొని రూ.21వేలు జీతం పెంచాలని కోరారు. సర్పంచ్ లలిత, కార్యదర్శి గౌస్ సాహెబ్ మాట్లాడుతూ పంచాయతీ పాలకవర్గ సభ్యుల అభిప్రాయం ఉన్నత స్థాయి అధికారుల అనుమతితో జీతాలు పెంచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-బొమ్మనహల్ : మండలంలోని శ్రీదరగట్ట గ్రామంలో జంగమ లక్ష్మీదేవి వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి ఆమె అంత్యక్రియల కోసం రూ. 5000 మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి, టిడిపి నాయకులు లారీ చంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ ఎర్రిస్వామి, చెరువు సంఘ ఉపాధ్యక్షులు వెంకటేశులు, లింగప్ప నివాళులు అర్పించారు.

వీఆర్ఏ అంత్యక్రియలకు తక్షణ సహాయం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని తూట్రాళ్లపల్లి గ్రామ వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు రామకృష్ణ భార్య నాగమ్మకు ఆయన అంత్యక్రియలకు డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు రెవిన్యూ సిబ్బంది రూ.15000ల సోమవారం తక్షణ సహాయం అందజేశారు. రామకృష్ణకు ఇద్దరు కుమార్తెలు లక్ష్మీ నారాయణమ్మ, సరస్వతి ఇద్దరు కుమారులు గురుమూర్తి, సోమశేఖర్ ఉన్నారు.

చంద్రబాబువన్నీ మోసపూరిత హామీలు

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని చింతలయపల్లె, కమలపాడు, గ్రామాలలో వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి ,వైసీపీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు బోగతి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులతో కలిసి సోమవారం 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారని, ఏడాది గడిచినా హామీలను అమలు చేయలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి, మల్లికార్జున, హరీష్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాముడు, రంగస్వామి పాల్గొన్నారు.

మట్కా బీటర్ అరెస్ట్

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని చిన్నపొలమడ గ్రామంలోని మఠం దగ్గర మట్కా చీటిలను వ్రాస్తున్న వేల్పుల రంగనాయకులు (60)సంలు అను వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి నగదు రూ.15,130, 02 మట్కా నంబర్లు రాసిన చీటీలు, ఒక బాల్ పెన్ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడమైనదని రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

చంద్రన్న సుఖీభవకు తరలిరండి

విశాలాంధ్ర-అమరాపురం: మడకశిర పట్టణంలో ఎమ్మెల్యేరాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నేడు ఉదయం 10గంటలకు నిర్వహించబోయే చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న రైతులు 100 ట్రాక్టర్లకు తగ్గకుండా ర్యాలీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ ఈ.కృష్ణమూర్తి, మండల సింగల్ విండో అధ్యక్షులు గణేష్ మండల కోరారు.